**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము**

**గౌరవనీయ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి**

**శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రాజశేఖర్ రెడ్డి**

ఎఫ్.సి.ఎ. సంఖ్య. 204/2017 లోని ఐ.ఎ. సంఖ్యలు 1,2 మరియు 3/2019

తేదీ: 23.04.2019

**మధ్య:**

పూర్ణిమా రాణి కజ్జమ్ ... అప్పీలుదారు

**మరియు**

బాలాజీ అంకం ... ప్రతివాది

**అప్పీలుదారు తరపు న్యాయవాది – శ్రీమతి దీపికా గడ్డే**

**ప్రతివాది తరపు న్యాయవాది ....... శ్రీ కట్టా శివకుమార్**

**శ్రీ బాలాజీ అంకం (పార్టీ–ఇన్–పర్సన్)**

**న్యాయస్థానము ఈ క్రింది తీర్పును వెలువరించినది: –**

**ఉమ్మడి తీర్పు:( గౌరవనీయ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింఘ్ చౌహాన్ గారిచే వెలువరించబడినది)** అప్పీలుదారురాలైన శ్రీమతి పూర్ణిమా రాణి కనిజమ్ మరియు ప్రతివాది అయిన శ్రీ బాలాజీ అంకమ్ ఈ కోర్టులో హాజరైనారు.వారి యొక్క గుర్తింపును తెలియజేయుట కొరకు

వారిరువురూ వారి యొక్క ఆధార్ కార్డులను ఈ కోర్టులో అప్పగించిరి.వారిరువురూ వారి తరపు న్యాయవాదులచే కూడా గుర్తింపబడిరి.

కక్షిదారులిద్దరూ రాజీపడుటకు సిద్ధపడిరి.వారి రాజీని రాజీ మెమో యొక్క నిబంధనలనుసరించి లిఖితము, చేయుటకును మరియు గౌరవనీయ న్యాయమూర్తి,ఫ్యామిలీ కోర్టు, రంగారెడ్డి జిల్లా వారు తేది. 16-05-2017 నాడు ఎఫ్.సి,ఓ.పి.సంఖ్య.1500/2013లో జారీ చేసిన ఉత్తర్వులను, డిక్రీని కొట్టివేయుటకు ఐ.ఎ.సంఖ్య.1/2019 దాఖలు చేసిరి. మరియు వారి అప్పీలులోని వినతిని సవరణ చేయుట కొరకు అనుమతించవలెనని ఐ.ఎ.సంఖ్య.2/2019 దాఖలు చేసిరి. మరియు ఆ శాసనము యొక్క షరతును సవరించి, పరస్పర అంగీకారము ప్రకారము విడాకులు మంజూరు చేయవలెనని కోరుచూ కక్షిదారులిరువురూ ఐ.ఎ.సంఖ్య.3/2019 దాఖలు చేసిరి.

ఐ.ఎ.సంఖ్య.1/2019తో పాటు అవగాహనా మెమో తేది: 09-03-2019 నాడు సమర్పించిరి.అట్టి అవగాహన మెమొరాండములోని షరతులు ఈ క్రింది విధముగా నున్నవి.

" 1) తేది. 16-05-2017 నాడు న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు,రంగారెడ్డి జిల్లా వారు జారీ చేసిన ఉత్తర్వులను, డిక్రీని రద్దు చేయుటకు మరియు పరస్పర అంగీకారము ప్రకారము విడాకులు తీసికొనుటకును ఈ కేసులోని ప్రతివాది అంగీకరించెను.

2) పైన తెలిపిన పరిష్కారము దృష్ట్యా, తేది. 09-03-2019నాడు అవగాహనా మెమోలో ప్రస్తావించిన రీతిగా తన సందర్శన హక్కులకు భంగము కలుగనిచో, మైనర్ బాలిక యుక్త వయస్కురాలగు వరకు ఆమె శాశ్వత సంరక్షణను అప్పీలుదారురాలికి అప్పగించుటకు ప్రతివాది అంగీకరించెను.

3) ఇరు పక్షముల వారు వారి పరస్పర ఆరోపణలను వెనుకకు తీసికొనుటకును

మరియు ఒకరిపై ఒకరు మాత్రమే గాక, వారి ఇరువురి కుటుంబ సభ్యులపైననూ కేసులను దాఖలు చేయకుండుటకు అంగీకరించిరి.

4) అప్పీలుదారు, ఆమె కుమార్తెకు పూర్తిగా తుది పరిష్కారము ద్వారా ఇరవై లక్షల రూపాయలు (రూ.20,00,000) చెల్లించుటకు ప్రతివాది అంగీకరించెను. అట్టి 20,00,000/- రూపాయల నుండి 15,000,00/- రూపాయలను మైనర్ బాలిక వసుమతి అంకం పేరిట 10 సంవత్సరముల కాల పరిమితితో ఫిక్స్డ్ డిపాజిట్ చేయుటకును, అప్పీలుదారు సంరక్షకురాలిగా నియమించుబడుటకును మరియు అట్టి ఫిక్సెడ్ డిపాజిట్ నుండి నిర్ణీత సమయము కంటే ముందు సొమ్మును విడదీసి తీయకుందుటకును అప్పీలుదారు అంగీకరించెను. ఒక్కక్కటీ 5,00,000/-రూపాయల విలువ గల డిమాండ్ డ్రాఫ్టులను ప్రతివాది ఇంతకుముందే మైనర్ బాలిక వసుమతి అంకం పేరిట ఖరీదు చేసెనని అప్పీలుదారు తెలిపెను. ఆ ముందు డ్రాఫ్టుల వివరములు ఈ క్రింది విధముగా నున్నవి. తేది. 15-03-2017నాడు సంఖ్య.006457 గల డిమాండ్ డ్రాఫ్ట్ విలువ 5,00,000/- రూపాయలు ఏక్సిస్ బ్యాంక్, సత్యనారాయణపురము బ్రాంచులో తీసికొనినది. తేది. 26-03-2019నాడు డి.డి.సంఖ్య.030321గల, 5,00,000/- రూపాయల విలువ గలది, ఏక్సిస్ బ్యాంక్, సూర్యారావు పేటబ్రాంచులో తీసికొనినది. తేది.27-03-2019నాడు డి.డి.సంఖ్య.030323 గల, 5,00,000/- రూపాయల విలువ గలది, ఏక్సిస్ బ్యాంక్, సూర్యారావు పేట బ్రాంచులో తీసికొనినది. పై మూడు డ్రాఫ్టుల మొత్తము విలువ 15,00,000/- రూపాయలు మరియు తేది. 11-03-2019 నాడు డి.డి.సంఖ్య. 006464తో 5,00,000/- రూపాయల విలువ గల డ్రాఫ్ట్ ను ఏక్సిస్ బ్యాంక్, సత్యనారాయణ పురము, విజయవాడ లో అప్పీలుదారు పేరిట తీసికోనెను. ఈ నాటి వరకు చేసిన చెల్లింపుల సూచిక మెమోతోపాటు మొత్తము 4 డ్రాఫ్టులను ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి, విజయవాడ వారి ముందు

డిపాజిట్ చేసిరి.

5) కక్షిదారులిరువూరు వారు ఒకరిపై ఒకరు వేసిన కేసులను వెనుకకు తీసికొనుటకు అంగీకరించిరి.ఇట్టి అవగాహనా మెమొరాండములో చేరుటకు, ఏవిధమైన కుట్రగాని, దిద్దుబాటు గాని, వంచన గాని లేదని ఇరువైపుల వాదులు మరియు ప్రతివాదులు బహిరంగముగా ప్రకటించిరి. అందును బట్టి వారి స్వచిత్తముతోనూ, సమ్మతితోనూ కక్షిదారులిరువురూ ఈ పత్రములో సంతకములు చేసిరి. ”

తేది. 09-03-2019నాడు ఐ.ఏ.సంఖ్య 3/2019తో పాటు దాఖలు చేసిన అవగాహనా మెమొరాండములోని షరతులు ఈ క్రింది విధముగా నున్నది.

“1) మొదటి పక్షము (భార్య) మరియు మూడవ పక్షము (భర్త) కలసి, గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము తెలంగాణ వారి ఎదుట హాజరు కావలెననియు, ఈ అవగాహన మెమోరాండము సమర్పించి, ఎఫ్.సి.ఏ.సంఖ్య.204/2017 కేసులో పరస్పర అంగీకార విడాకులు తీసికొనుటకు నిర్ణయించబడినది.

2) మైనరు బాలిక (రెండవ పక్షము) యొక్క శాశ్వత సంరక్షణ బాధ్యతను ఆమె తల్లికి (మొదటి పక్షము) అప్పగించుటకు నిర్ణయించబడినది. కాబట్టి బాలిక తల్లియైన పూర్ణిమా రాణి కణిజమ్, (మొదటి పక్షము) తన కుమార్తెయైన వసుమతి అంకం (రెండవ పక్షము) యుక్త వయస్కురాలగు వరకు సంరక్షకరాలుగా నిర్ణయింపబడినది.

2) 3) అన్ని పక్షము వారు (కుటుంబ సభ్యులతో సహా) ఒకరిపై ఒకరు వేసిన ఆరోపణలను వెనక్కి తీసికొనుటకును కక్షిదారులిద్దరూ ఒకరిపై ఒకరు గానీ, వారి ప్రతిపక్షము వారి కుటుంబ సభ్యులపై గానీ వారి గడిచిపోయిన, వర్తమాన మరియు భవిష్యత్తు

వివాహ సంబంధముల గూర్చి, ప్రస్తుతము అమలులో ఉన్న శాసనముల రీత్యా గానీ, భవిష్యత్తు శాసనములననుసరించి గానీ, ఎటువంటి సివిల్ గానీ క్రిమినల్ కేసులు గాని క్రొత్తగా దాఖలు చేయకూడదని నిర్ణయించబడినది.

3) 4) మూడవ పక్షము (భర్త) తుది పరిష్కారము చొప్పున 20,00,000/- రూపాయలు పూర్తిగా చెల్లించుటకునూ, మొదటి పక్షము, రెండవ పక్షము వారు మనోవర్తి లేక భరణము క్రింద భవిష్యత్తులో ఎటువంటి ధనమును ప్రతివాది నుండి ఆశించకూడదని నిర్ణయించబడినది.మొదటి పార్టీ పేరిట పూర్తిగా 5,00,000/- (ఐదు లక్షలు రూపాయలు) తుది తీర్మానము ప్రకారము చెల్లించుటకును, మరియు పూర్తిగా 15,00,000/- ( పదిహేను లక్షల రూపాయలు) తుది తుది తీర్మానము ప్రకారము రెండవ పక్షము పేరిట చెల్లించుటకు మూడవ పక్షము అంగీకరించెను. అట్టి చెల్లింపుల వివరములు ఈ క్రింది విధముగా నున్నవి :-

(i) (i) మూడవ పక్షము డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు మొదటి పక్షముకు చెల్లించుటకు అంగీకరించెను.

(ii) (ii) మొదటి పక్షము యొక్క సంరక్షణలో నున్న రెండవ పక్షము పేరిట 15,00,000/- రూపాయలు (పదిహేను లక్షలు) 10 సంవత్సరముల కాల పరిమితి తో ఫిక్సెడ్ డిపాజిట్ లో

పెట్టుటకు మూడవ పక్షము వారు అంగీకరించిరి. సంరక్షకురాలు అట్టి ఫిక్సెడ్ డిపోజిటుపై వచ్చు వడ్డీని మూడు నెలలకొకసారి పోషణ కొరకు తీసికొనవచ్చును. కాలపరిమితి కంటే ముందుగా, ఎట్టి పరిస్థితులలోనూ అట్టి ఫిక్సెడ్ డిపాజిట్ ను మొదటి పక్షము (సంరక్షకురాలు) విడగొట్టి, సొమ్ము తీసికొనరాదు.

**తేదీ: 23.04.2019**

5) ఇరు పక్షముల వారుఒకరిపై ఒకరు వేసిన కేసులను ఈ అవగాహనామెమోలో సంతకము చేసిన నాలుగు వారముల లోపుగావెనుకకు తీసికొనవలెను అని అంగీకరించబడింది.ఈ అవగాహనా మెమోలో సంతకము చేసిన కారణముచే ఈ క్రింది కేసులను చట్టప్రకారము కోర్టులో పరిష్కరించిన తదుపరి, ఈ కేసులను మరల మొదలు పెట్టుటకు గానీ, యధాస్థితికి తెచ్చుటకు గానీ, క్రొత్త కేసులను ఒకరిపై ఒకరు దాఖలు చేయుటకు గానీ ఇరు పక్షముల వారికి ఎటువంటి హక్కు లేదు.

**మొదటి పక్షము యొక్క సహకారముతో పరిష్కరించవలసినకేసుల జాబితా: –**

*(i)* (i) గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము, తెలంగాణాలో దాఖలు చేసిన విడాకుల అప్పీలు ఎఫ్.సి.ఎ. సంఖ్య. 204/2017.

*(ii)* (ii) మొదటి అదనపు, చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేసిన డి.వి.సి. సంఖ్య. 44/2017.

*(iii)* (iii) VII అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో దాఖలు చేసిన ఓ.ఎస్.సంఖ్య. 472/2015.

(iv) ఫ్యామిలీ కమ్ –నాలుగవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో

దాఖలు చేసిన ఎమ్.సి.సంఖ్య. 177/2017.

(v) గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము, ఆంధ్రప్రదేశ్ లో VI ఎ.సి.ఎమ్.ఎమ్, విజయవాడలో రద్దు కొరకు దాఖలు చేసిన సిసి.సంఖ్య.868/2018.

**మూడవ పక్షము యొక్క సహకారముతో పరిష్కరించవలసిన కేసుల జాబితా:-**

*(i)* ఫ్యామిలీ-కమ్-*IV* అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో దాఖలు చేసిన జి.డబ్ల్యు.ఓ.పి.సంఖ్య.*1022/2015.*

*(i)* (ii) గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము ఆంధ్రప్రదేశ్ లో దాఖలు చేసిన సి.ఆర్.పి.సంఖ్య.2826/2017.

(iii) గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము, తెలంగాణలో దాఖలు చేసిన సి.సి.ఎస్.ఆర్. సంఖ్యలు.9449/2015, 9771/2015 మరియు 6408/2016.

*(iv)* (iv) గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము, తెలంగాణలో దాఖలు చేసిన సి.ఆర్.ఎల్.పి.సంఖ్య.12294/2017.

*(v)* (v) XIX మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు, సైబరాబాదు, కూకట్ పల్లిలో దాఖలు చేసిన సిసి.సంఖ్య. 104/2016.

*(vi)* (vi) II అదనపు జిల్లా జడ్జి, విజయవాడలో దాఖలు చేసిన క్రిమినల్ ఎమ్.పి.సంఖ్య. 2234/2018.

**చెల్లింపుల సూచిక :-**

*1.* 1. మొదటి పక్షము డి.వి.సి.సంఖ్య. 44/2017, ఎమ్.సి. సంఖ్య.177/17, ఓ.ఎస్.472/2015 కేసులను ఆపివేసినపుడు మరియు క్రిమినల్ ఎమ్.పి.సంఖ్య.2234/2018, సి.ఆర్.పి. సంఖ్య.2826/2017, సి.సి.ఎస్.ఆర్.సంఖ్య.

9449/2015, 9771/2015 మరియు 6408/2016 కేసులను మూసి వేసినపుడు, ఐదులక్షల విలువ గల డిమాండ్ డ్రాఫ్ట్ మొదటి పక్షమునకు అందించబడును.

2. ఎఫ్.సి.ఎ.నెం. 204/2017 కేసులను మూసివేసినపుడు పదిహేను లక్షల విలువ గల డిమాండ్ డ్రాఫ్ట్ అందించబడును.

ఎఫ్.సి.ఎ.సంఖ్య. 204/2017ను మూసివేసినంతనే, సి.సి.సంఖ్య.104/2016 మరియు జి.డబ్ల్యు.ఓ.పి. 1022/2015 కేసులను మూడవ పార్టీ మూసివేయును. అనంతరం IV ఎసి.ఎమ్.ఎమ్. కోర్టు విజయవాడలో వేసిన సి.సి.సంఖ్య. 868/2018 కేసు మూసివేయబడును.

6. ప్రతీ నెలలో మొదటి ఆదివారము ఉదయము 8.00 గంటల నుండి 9.00 గంటల వరకు స్కైప్ వీడియో కాల్, మూడవ పక్షము (తండ్రి) మరియు రెండవ పక్షమగు మైనర్ బాలిక వసుమతి అంకం తో జరుగునని తీర్మానించిరి. చెప్పబడిన సమయంలో ఇది సాధ్యము కానిచో అదే రోజు వేరొక సమయమును నిర్ణయించి ఆ విషయము మూడవ పక్షమునకు స్కైప్ మేసేజును అతని స్కైప్ ఐ.డి: నారాయణాయటి కృపకు పంపి,సమాచరమిచ్చెదరు.

రెండవ పక్షము యొక్క స్కైప్ ఐ.డి: వసుమతి2010@అవుట్లుక్.కామ్.బాలిక **అందుబాటు ఈ** స్కైప్ 7వ తేది ఏప్రిల్, 2019 నుండి అమలు చేయబడును.

*7)* 7. ఇందులోని అన్ని పక్షముల వారు పరస్పర సహకారమందించి, రాజీ పత్రములోని షరతులను అమలు చేయు ప్రక్రియలో కేసులను మూసివేయు క్రమములో ఒకరికొకరు ఆటంకములు కల్పించరాదని తీర్మానించిరి.

8) 8. అన్ని పక్షముల వారు వారి దైనందిన కార్యక్రమములో జోక్యము కలుగజేసి కొనరాదని ఎవరి భావి జీవితము వారు స్వతంత్రముగా జీవించులాగున,ఒకరికొకరు ఎలాంటి ఆటంకములు కలిగించరాదనియు, సాధారణ అవగాహన కలిగి శాంతియుతమైన జీవనము గడుపుటకు సహకరించాలని తీర్మానించిరి.

9) 9) ఈ ఒప్పందము వలన మొదటి రెండవ, మూడవ పార్టీల మధ్య గల ముఖ్యమైన అన్ని చట్టబద్ధమైన బంధములు తీరిపోయినవి, అనగా ఒప్పంద పత్రములో పొందుపరచినవి తప్ప, మొదటి పక్షము, రెండవ పక్షము వారు వారి జీవితములో చివరిసారిగా మూడవ పక్షముతో కలసి వుందును.

10) 10. అన్ని పక్షముల వారు కూడా వారికి ఒకరిపై ఒకరు ఇచ్చేవి అనగా స్వంత వస్తువులు, సామాన్లు, బట్టలు, నగలు, బంగారము మొదలగునవి ఏమీ లేవని రూఢిగా చెప్పిరి. అన్ని పక్షముల వారు ఇచ్చి పుచ్చుకొనే మారకము వేమియూ వారి మధ్య లేవని అంగీకరించిరి.

11) 11. ఈ ఒప్పందములోని షరతుల ప్రకారము అన్ని పార్టీల వారు పరస్పర సహకార మందించి, అన్ని కేసులను వెనుకకు తీసికొనుటకు అంగీకరించిరి. ఈ ఒప్పందములో సంతకము చేసినందున,పైన చెప్పిన కేసులను పరిష్కారము చేసిన తరువాత తిరిగి ఆ కేసులను మొదలు పెట్టుటకు గానీ, యధాస్థితికి తెచ్చుటకు గానీ, ఒకరిపై ఒకరు క్రొత్త కేసులను వేయుటకు గానీ, వారికి హక్కులేదు.

12) 12. ఈ పార్టీలన్నియు, ఈ ఒప్పందములో వ్రాయబడిన విషయములను పరిష్కారము కాని కేసులలో ఉపయోగించమనియు అనగా ఒప్పందము చివరి దశకు రాని కేసులలో వాడబోమని అంగీకరించిరి.

13) 13. అన్ని పక్షముల వారు కూడా ఒకరిపై ఒకరు గానీ, వారి బందువుల

ద్వారా గానీ ఎలాంటి చెడు విషయములు వారి కుమార్తె వసుమతికి చెప్పరాదని తీర్మానించిరి.

***14)*** 14. ఈ దస్తావేజు (పత్రము)లో సంతకములు చేసినందున ఇట్టి పార్టీలు ఈ అవగాహనా మెమోకు కట్టుబడి ఉండి వీలైనంత త్వరగా దీనిని అమలు చేయవలెను.ఒకవేళ ఏ పక్షము **వారైనను ఈ అవగాహనా మెమోను అనుసరించకపోతే మిగిలిన పార్టీ చట్ట పరమైన శాసనముల ద్వారా చర్య తీసికొనుటకు అట్టి పక్షము వారికి వ్యతిరేకముగా ముందుకు సాగును.**

*15)* 15. పైన తెలిపిన పరస్పర అంగీకార షరతుల రీత్యా , మొదటి పక్షము, మరియు రెండవ పక్షము వారు మూడవ పక్షము నుండి గానీ, అతని కుటుంబ సభ్యుల నుండి గానీ, భవిష్యత్తులో ఎటువంటి పోషణను లేక శాశ్వత మనోవర్తిని కోరరాదు.అదే విధముగా మూడవ పక్షము కూడా భవిష్యత్తులో మొదటి పక్షము నుండి గానీ, ఆమె యొక్క కుటుంబ సభ్యుల నుండి గానీ, ఎటువంటి పోషణను, మనోవర్తిని కోరకూడదు.మొదటి పార్టీ మరియు రెండవ పార్టీ భవిష్యత్తులో మూడవ పార్టీ గానీ, అతని కుటుంబ సభ్యులు గానీ వారికి ఏదైనా చరాచర ఆస్తులు ఇచ్చుటకు బద్దులై ఉన్నారని కోర్టులో ఎలాంటి సివిల్ మరియు క్రిమినల్ కేసులు వేయరాదు.అదే విధముగా మూడవ పార్టీ కూడా మొదటి పార్టీపై గానీ, వారి కుటుంబ సభ్యులపై గానీ భవిష్యత్తులో చరాచర ఆస్తులపై కోర్టులో ఎటువంటి కేసులు వేయరాదు."

కక్షిదారులిద్దరూ హిందూ విహహ చట్టము, 1955లోని విభాగము 13-బి ప్రకారము దరఖాస్తు వేసిరి.చాలా కాలము నుండి వారిరువురూ వేరుగా జీవించుచున్నారు కాబట్టి చట్టరీత్యా 6 నెలల గడువును కొట్టి వేయడమైనది.

కాబట్టి, అప్పీలుదారురాలికి, ప్రతివాదికి తేది. 17-04-2006 నాడు జరిగిన వివాహము

రద్దు పరచబడెను.

దానిమూలముగా, ఐ.ఎ.సంఖ్యలు 1,2 మరియు 3/2019 అనుమతించబడినవి. మరియు ఈ అప్పీలు పరిష్కరింపబడెను.

రిజిస్ట్రీ వారు పైన పేర్కొన్న రాజీ పత్రములోని షరతులనను అనుసరించి డిక్రీని తయారుచేయుటకు ఆదేశించబడిరి.

**(శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి)**

**ఎ. రాజశేఖర రెడ్డి, న్యాయమూర్తి**
తేదీ: 23.04.2019